# బూడిద శ్రీకాంతు జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు

**కాప్రా,జవహర్ నగర్ (వాస్తవ తెలంగాణ న్యూస్):** మేడ్చల్ జిల్లా కాప్రా మండలంలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28 వ డివిజన్ పరిధి లోని మదర్ థెరిస్సా వికలాంగుల కాలనీ చౌరస్తాలో రంజాన్ మరియు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థం మథర్ థెరిస్సా కాలనీ అధ్యక్షులు బూడిద ఆధ్వర్యంలో చలివేంద్రం నిర్వహించడం జరిగింది ఈ చలివెంధ్రాన్ని మాజీ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ మాజీ సర్పంచ్ కారింగుల జ్యోతి శంకర్ గౌడులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు స్థానిక ప్రజలకు మొదటి రోజు కావడంతో మజ్జిగా అందజేశారు అనంతరం నిహారిక శంకర్ గౌడులు మాట్లాడుతూ వేసవి కాలంలో దారిన వెళ్లే ప్రజల దాహర్తిని తీర్చేందుకు బూడిద వెంకటేష్ తో పాటు ఇంకా కొందరు పుణ్యాత్ములు మరియు స్వచంద సంస్థలు ముందుకు వచ్చి అవసరం ఉన్నదగ్గర చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనీ కోరారు బూడిద వెంకటేష్




మాట్లాడుతూ వికలాంగులు హృద్దులు దారిన వెళ్లే వారు ఎండాకాలంలో మంచినీటి కోసం ఎవ్వరు ఇబ్బంది పకూడదు నా కుమారుడు బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నాం వారానికి ఒక రోజు మజ్జిగా మిగతా రోజులు చల్లని నీటిని అందిస్తామని తెలియజేశారు

ఈ కార్యక్రమం లో జేఎంసి ఎమ్మార్పీఎస్. అధ్యక్షులు కొయ్యడా వెంకటేష్ కార్మిక సంగం అధ్యక్షులు చెన్నా పురం యాదయ్య మహేందర్ యాదవ్ ఎం. మంజుల. రవి మీనాక్షి కె వెంకటేష్ బాల మురళి కె శ్రీను బి వీరాస్వామి బి బాబు కృష్ణ సంతోష్ గౌడ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గ్రీన్ లీఫ్ మోడ్యులర్ కంపెనీ అధినేత పారెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు.......




**కాప్రా, చర్లపల్లి (వాస్తవ తెలంగాణ న్యూస్):** మేడ్చల్ జిల్లా, కాప్రా, మండలం చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియా లో గ్రీన్ లిఫ్ మోడ్యులర్ కంపెనీ అధినేత పారెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో కంపెనీ ఎంప్లాయిస్ ఉగాది సంబరాలు జరుపుకోవడం జరిగింది. మరియు ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో మీరు అనుకున్న పనులు విజయవంతంగా పూర్తి కావాలని జీవితంలో ఎదురైన కష్టాలను ఎదురుకొని ధైర్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఉగాది పచ్చడిలో లాగే తీపి, పులుపు, చేదు, వగరులాగా జీవితం సమ్మిళితమైందని... కష్టాలు వచ్చాయని కుంగిపోకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొనే మార్గం ఖచ్చితంగా ఉండే ఉంటుందని.. దానిని అన్వేషించి ముందుకు సాగాలని అందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు...

## ఉగాది వేడుకల్లో పాటలు పాడిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ఉగాది వేడుకల్లో భాగంగా సంగారెడ్డిలోని శ్రీరామ మందిరంలోని మాజీ ఎమ్మెల్యే టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆదివారం రాత్రి భజన చేశారు. భజనతో పాటు పాటలు పాడారు శ్రీరాముని పై పాటలు పాడుతూ కార్యకర్తలను ఉత్సవ పరిచారు. ప్రతి సంవత్సరం శ్రీరాముని ఉత్సాహంలో పాల్గొంటారు అనంతరం ఆలయ పురవీధుల మీదుగా ఊరేగింపు కార్యక్రమాన్ని జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఊరేగింపు కార్యక్రమాన్ని జరిపించి శ్రీరాముని దర్శించుకున్నారు. ఇలాంటి అప్పుడు ప్రతి ఉగాది రోజు పేలాల లడ్డూలు పంచడం ఆనవాయితీగా వస్తున్న పండుగకు, జగ్గారెడ్డి ఏర్పాటుచేసిన పేలాల లడ్డులను పైనుంచి విసిరి నా లడ్డులను పట్టుకున్న వారు అదృష్టవంతులని నమ్మకంతో అక్కడ ప్రజలు నమ్మకం. ఈ యొక్క కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని లడ్డూలు అధిక సంఖ్యలో అందుకున్నటువంటి ప్రజలకు శ్రీరాముని నమ్మకానికి అదృష్టమని వారు పేర్కొన్నారు.

## అత్యాచారం చేసిన ఇద్దరు వ్యక్తులను తొందరగా అరెస్టు చేసిన పోలీసులు




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా కంది మండలం మామిడిపల్లి చౌరస్తా వద్ద ఆటోలో వెళుతున్న మహిళపై అత్యాచారానికి పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేసి నట్లు ఎస్పీ పరితోష్ పంకాజ్ తెలిపారు. సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇది ఈనెల 25వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో జరిగిన సంఘటన ఆటోలో వెళుతున్న వారు ఆపిన సమయంలో స్కూటీపై వచ్చిన ఇద్దరూ యువకులు ఆటోలో ఉన్నటువంటి మహిళపై వీరు అత్యాచారం చేసినట్లు తెలిపారు. ఆమె భర్త అదే రోజు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగినందున తొందరగా ఆ వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. ఇలాంటి వ్యక్తులను తొందరగా పట్టుకుని అరెస్టు చేసి జల్ నుంచి రాకుండా చూడాలని మామిడిపళ్ళువాసులు అందరూ ఎస్పీని కోరారు.

## మేడ్చల్ మున్సిపాలిటీ ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

**మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.**



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎంతో నియమ నిష్టలతో నెలపాటు ఉపవాస దీక్షలు తీసుకుని ఉపవాసాలు ఉండి ఈరోజు ఉపవాస దీక్షలు ముగించు కుని,ఈదుల్ ఫితర్ నమాజ్ చదువుకుంటున్న తెలంగాణ రాష్ట్ర,మేడ్చల్ జిల్లా మున్సిపా లిటీ,ఉమ్మడి మేడ్చల్ మండల,పట్టణ ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పర్వదిన శు భాకాంక్షలు (ఈద్ ముభారక్) తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని,అన్ని వృత్తులకు సంబంధించినవారు చేతినిం డా పని ఉండి అందరి కుటుంబాలు ఆనందంగా ఉండాలని ఆ "అల్లా" ని వేడుకుంటున్నానని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేశారు

## సంగారెడ్డి లో భారీగా రంజాన్ ప్రార్థనలు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** సంగారెడ్డి పట్టణ పరిధిలోని హాస్టల్ గడ్డ వద్ద ఈదిగలో రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రార్థన అనంతరం ఒకరినొకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మత పెద్దలు రంజాన్ యొక్క ఆశీర్వాద వచనాల గురించి తెలిపారు, ఒక నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేసినటువంటి ముస్లిం సోదరులు నేడు ముగియడంతో మంచి ఉపవాస దీక్షలు విరమించుకొని మళ్లీ సోదరులందరూ పండగ చేసుకుని రంజాన్ పండుగని అతి పెద్దగా చేసుకుంటారని వారు తెలిపారు. ఈ సందర్భంగా బందోబస్తుగా ఉన్నటువంటి పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. డి.ఎస్.పి సత్తయ్య గౌడ్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలి. అలాగే పట్టణ సిఐ రమేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినది. కులమతాలకు అతీతంగా రంజాన్ మాసాన్ని నిర్వహించడం అందరికీ శుభాకాంక్షలు అని ఆయన తెలియజేశారు.

## టోర్నమెంట్లో విజేతలకు బహుమతులు: ఎమ్మెల్సీ అంజిరెడ్డి




**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ :** గుమ్మడిదల మండల కేంద్రంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో విజేతలకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి బహుమతు అందజేశారు.గెలుపొందిన జట్టుకు అభినందనలు తెలిపారు.రన్నరప్ జట్టు అద్భుతంగా పోరాడింది,మరోసారి విజయం సాధించేందుకు మరింత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఆర్గనైజర్ గోవర్ధన్ రెడ్డి, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## రంజాన్ బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పీ




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** సంగారెడ్డి పట్టణంలోని చింతలపల్లి లోని దర్గ వద్ద రంజాన్ బందోబస్తు ఏర్పాటు చేసినటువంటి పోలీసు బంధువస్థను ఎస్పీ పరితోష్ పంకాజ్ సోమవారం పరిశీలించారు. పోలీస్ బందోబస్తు గురించి అడిగి. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కుల మత లకు అతీతంగా రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, మరియు పట్టణ సిఐ రమేష్, రూరల్ సీఐ క్రాంతి కుమార్. పోలీసులు పాల్గొన్నారు జాగ్రత్తగా ఉండాలని ఎస్పి సూచించారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ నివాసంలో రంజాన్ పండుగ శుభాకాంక్షలు




**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు పట్టణంలో సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు. మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నివాసంలో ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంకర్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తక్షణమే స్పందించి డంపు యాడ్ రద్దు చేయాలి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** నల్లవల్లి ప్యారా నగర్ డంప్ యార్డ్ వ్యతిరేకంగా గుమ్మడిదలలో 55 వరోజు గుమ్మడిదల మండల కేంద్రంలో రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి.రిలే నిరాహార దీక్షలో అనంతారం కురుమ సంఘం ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. దీక్షకు మద్దతుగా కురుమ సంఘం రూ.5000 అందజేశారు.చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి డంపు యార్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి కుమార్ గౌడ్, దోమడుగు బాల్ రెడ్డి, రైతు అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి పోచుగారి మోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, జగ్గారెడ్డిబాల్ రెడ్డి, దీక్షలో కురుమ సంఘం ప్రతినిధులు రాజేశ్వర్ కురుమ, యాదగిరి కురుమ, శ్రీకాంత్ కురుమ, మనీష్ కురుమ, అజయ్ కురుమ, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## బాక్స్ బిల్లుకు వ్యతిరేకంగా మైనారిటీల నిరసన



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామంలో ముస్లిం సోదరులు వ్యతిరేకంగా సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు రంజాన్ ప్రార్థన అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. పక్ష బోర్డు సవర్ణ పేరుతో భూములను కాజేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ముస్లిం మత పెద్దలు ఆరోపించారు. అంతేకాకుండా ఉన్నటువంటి పక్ష భూములను లాక్కనే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని దీనికి వ్యతిరేకంగా అనంతసాగర్ లోని గ్రామంలో ముస్లిం పెద్దలు సోమవారం లాబోడు పిలుపుమేరకు నల్లబడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు. ముస్లిం మత పెద్దలు చెప్పినట్లుగా మా యొక్క భూములు మాకు ఒక భూములు ఇవ్వాలని వారు తెలిపారూ.

## హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి కెవిపిఎస్



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ప్రవీణ్ పగడాల పాస్టర్ మృతిపై హైకోర్టు సిట్టింగ్ జరిగితో విచారణ జరిపించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన. ప్రవీణ్ మూర్తి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రవీణ్ మత్తుపై అనుమానాలు ఉన్నాయని అలాంటి వారిని పాస్టర్ అంటే పవిత్రమైన మతపరమైన వ్యక్తి అని ఆయన మృత్యు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాణిక్యం తెలిపారు. ఎవరు పోయి నమ్మకం లేకుండా క్రైస్తవులకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు సమావేశంలో జిల్లా కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు. మతాలకు అతీతంగా నిలుస్తున్న మన భారతదేశంలో ఇలాంటి మత గురువులను ప్రాణాలు తీసుకోవడం చట్టరితే నేరమని వారు తెలిపారు. ప్రవీణ్ పగడాల పోస్టర్ ఇంటిపై హైకోర్టు సిట్టింగ్ జర్నీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## కాప్రా ఈద్గాలో 2500 వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన గోగిగర్ శివకుమార్ మరియు కృష్ణ....




**కాప్రా ( వాస్తవ తెలంగాణ న్యూస్):** మేడ్చల్ జిల్లా కాప్రా మండలంలోని కాప్రా ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ సమీపంలోని ఈద్గాలో ఈరోజు రంజాన్ సందర్భంగా గోగికర్ శివకుమార్ మరియు కృష్ణ (కిట్టు) ఆధ్వర్యంలో కాప్రా ఈద్గాలో ముస్లిం సోదరులకు 2500 వాటర్ బాటిల్స్ ఇవ్వడం జరిగింది ప్రతి సంవత్సరం మాదిరి ఈ సంవత్సరం కూడా ఈద్గా ప్రెసిడెంట్ బద్రుద్దీన్ గారు సూచనల మేరకు ఈద్గాలో ప్రార్థనకి వచ్చిన వాళ్ళందరికీ ప్రార్థన అనంతరం 2500 వాటర్ బాటిల్స్ స్వచ్ఛందంగా ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టిఆర్ఎస్ నాయకులు మైసయ్య, కొండల్ గౌడ్, కృష్ణ గౌడ్, సోమయ్య, మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

